RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -193 పేజీలు - 08 వెల - 04/- గురువారం 8 మే 2025

# పాక్ ఉగ్ర మూకల పై మెరుపుదాడి





## 'ఆపరేషన్ సిందూర్'.. 80 మంది ఉగ్రవాదుల హతం!

**పాక్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై భారత సాయుధ బలగాల మెరుపుదాడులు**





పహల్గామ్ దాడికి ప్రతీకారంగా జైషే, లష్కరే, హిజ్బుల్ టెర్రర్ క్యాంపులే లక్ష్యం

బహవల్పూర్, మురిద్కే స్థావరాల్లోనే 50-60 మంది ఉగ్రవాదులు హతం

భారత్ 'న్యాయం జరిగింది' అంటే.. 'యుద్ధ చర్య' అంటున్న పాక్




రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి పరిస్థితి వివరించిన ప్రధాని మోదీ

ఉగ్ర స్థావరాలపై దాడుల అనంతరం రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

భారత్‌పై దాడుల కుట్రలను భగ్నం చేయడమే లక్ష్యమని వెల్లడి



3లో

మే 07ఆంధ్ర ప్రగతి :జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ దళాలు బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని ఉగ్రవాద శిబిరాలపై విరుచుకుపడ్డాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన ఈ కచ్చితమైన దాడుల్లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు అత్యున్నత స్థాయి భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనతో ఇరు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.నిషేధిత ఉగ్రవాద సంస్థలైన జైషే మహమ్మద్ (జేఈఎం), లష్కరే తోయిబా (ఎల్ఈటీ), హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన మొత్తం తొమ్మిది స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి



## జైషే చీఫ్ మసూద్ అజార్ సోదరి, బావ సహా 10 మంది కుటుంబ సభ్యుల మృతి

కుటుంబ సభ్యులు చనిపోయినట్టు మసూద్ అజార్ స్వయంగా చెప్పినట్లు బీబీసీ ఉర్దూ కథనం

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్...



2లో

22 మంది మావోలు మృతి

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో ఎదురుకాల్పులు

ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు నిర్ధారణ

ఘటనా స్థలంలో కొనసాగుతున్న కాల్పులు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం

## దేశ వ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ ప్రారంభం

యుద్ధం వస్తే ప్రజలు తమ ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అవగాహన పెంచే కార్యక్రమం

50 ఏళ్ల తర్వాత మన దేశంలో తొలిసారి మాక్ డ్రిల్

దేశ వ్యాప్తంగా 244 ప్రాంతాల్లో మాక్ డ్రిల్



2లో



2లో

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీం షాక్

ఓఎంసీ కేసులో ఆమె పాత్రపై పునర్విచారణ అవసరమన్న ధర్మాసనం

తాజాగా సమగ్ర విచారణ చేపట్టాలని తెలంగాణ హైకోర్టుకు ఆదేశం

ఆమె పాత్ర ఉందో లేదో 3 నెలల్లో తేల్చాలి



## నైపుణ్యంతో నాణ్యమైన సేవలు

### స్వర్ణాంధ్ర, పీ4పై చంద్రబాబు సమీక్ష

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి శిక్షణ

నేను నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటా..

టెక్నాలజీ గురించి తెలుసుకుంటా

ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్

జనాభా నిర్వహణపై త్వరలో ప్రత్యేక విధానం

అమరావతి, **మే 07ఆంధ్ర ప్రగతి :** ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉద్యోగులందరూ నైపుణ్యాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు, కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు అందరూ నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రణాళిక, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. 'మిగతాది 2లో...

## సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి

24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్

ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు

అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్



2లో

## చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు 'ఆపరేషన్ సిందూర్' కొనసాగాలి

-పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసి భారత్ దీటైన జవాబు చెప్పింది.

-ఉగ్రవాదంపై పోరాటంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి యావత్ జాతి మద్దతిస్తుంది.

-క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించాలి.

-సామాజిక మాధ్యమాల్లో ఇష్టానుసారం పోస్టులు పెట్టవద్దు.

-భారత సైన్యాన్ని కించపరచినా... దేశ సమగ్రతకు విఘాతం కలిగేలా పోస్టులుపెడితే కఠిన చర్యలు.

-కాంగ్రెస్ లో కొందరు నాయకులు తమ వైఖరిని మార్చుకుంటే మంచిది.

-మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

హైదరాబాద్, **మే 07ఆంధ్ర ప్రగతి :** 'భారతదేశ సమగ్రతను దెబ్బ తీసేందుకు ప్రయత్నించి, పహల్గాంలో 26 మంది సామాన్యులను బలిగొంటూ చేసిన ఉగ్రవాద దాడిని ప్రతి ఒక్కరం చూసాము. ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురు చూసింది. చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆపరేషన్ సిందూర్ ఆగకూడదు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రతి భారతీయుడి సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ కీలక సమయంలో దేశ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి, ఐక్యతను ప్రదర్శించాలన్నారు. దేశంపై మిగతాది 2లో...



## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి -పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం



2లో

# చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు 'ఆపరేషన్ సిందూర్' కొనసాగాలి

**(మొదటి పేజీ తరువాయి)**
జరిగిన దాడిని ప్రతి ఒక్కరు తీవ్రంగా పరిగణించాలని, భారత సైన్యం చర్యలకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన నివాస%శీ% వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ కు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు. పాక్ సైనిక కేంద్రాల జోలికి పోకుండా, సాధారణ పౌరులకు ఇబ్బందులు కలుగకుండా ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలే లక్ష్యంగా భారత సైన్యం ముందుకు సాగడం అభినందనీయం. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజలంతా కట్టబడి ఉండాలి. భారతదేశ ఐక్యతను చాటాలి. ఉగ్ర దాడులపై బదులివ్వాలని ప్రతీ ఒక్క భారతీయుడు కోరుకున్నాడు ఏప్రిల్ 22వ తేదీన పెహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరిట మారణహోమం సృష్టించారు. 26 మంది పర్యటకులను దారుణంగా చంపేశారు. ఈ ఘటనతో దేశం మొత్తం శోకంలో మునిగిపోయింది. హిందువా? ముస్లిమా? అని అడిగి పర్యాటకులను చంపిన విధానం దారుణం. కలిమా చదవమని హిందువా, ముస్లిమా అని గుర్తించి మరీ చంపారు. ఇలాంటి ఘాతుకానికి దేశం సరైన రీతిలో బదులివ్వాలని ప్రతి ఒక్క భారతీయుడు కోరుకున్నాడు. గత రాత్రి భారత సైన్యం 9 ప్రధాన ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరపడంతో మనం ఆపరేషన్ సిందూర్ ను మొదలుపెట్టాం. 15 నుంచి 200 కిలోమీటర్ల లోపలి వరకు భారత సైన్యం వెళ్లి, ఉగ్రవాద సంస్థలకు చెందిన శిబిరాలపై దాడులు చేసి ధ్వంసం చేయడం ఉగ్రవాదులకు భారత్ ఇచ్చిన జవాబు హర్షణీయం.

**ప్రతిసారి సహనం.. సహనం అంటూనే ఉన్నాం**

కశ్మీర్ భారత దేశంలో అంతర్భాగం. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రమూకలు కశ్మీరీ పండిట్స్ ని చంపేశారు. అంత్యక్రియలు చేయడానికి శ్మశానానికి తీసుకువెళ్లిన వారిని కూడా చంపేశారు. హిందువుల మీద దాడి అనాదిగా జరుగుతూనే ఉంది. సరైన సమయంలో సరైన చర్య మోదీ తీసుకున్నారు. మన ఆర్మీ చేపడుతున్న చర్యలకు మద్దతు ఇస్తున్నాం. మేమంతా మీతో ఉన్నాం. ప్రత్యేకించి యుద్ధం సమయంలో పాకిస్థాన్ కి గట్టి పాఠం నేర్పాల్సి ఉంది. గతంలో లుంబినీ పార్క్, గోకుల్ చాట్ తదితర ప్రాంతాల్లో



దాడులు జరిగాయి. ఏ ఘటన జరిగినా, ఎలాంటి ఉపద్రవం ఎదురైనా– సహనం, శాంతి అంటూనే ఇంతవరకు తెచ్చుకున్నాం. ఇప్పుడు గట్టిగా గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతానికి ఆపరేషన్ సిందూర్ తిరిగి వీరత్వాన్ని నింపింది.

**సెలబ్రిటీలు సైతం బాధ్యతగా వ్యవహరించాలి**

శ్రీ మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణగదొక్కేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. మిలటరీ దళాలు యుద్ధం చేస్తున్నప్పుడు ఎవరూ, ఎక్కడా జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఆ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా పోస్టులు పెట్టవద్దు. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా కుక్కలా మొరగవద్దు. క్లిష్ట సమయంలో శ్రీ మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి. త్రివిధ దళాల పోరాటాన్ని కించపరచేలా, దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా ఎవరు కామెంట్స్ చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ డీజీపీ గారికి సూచించాను" అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు సమాధానంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "దేశాన్ని సెలబ్రిటీలు నడిపించడం లేదు. వారే దేశం మొత్తం గొంతుక కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారు కూడా ఈ తరుణంగా బాధ్యతగా దేశ సమగ్రత కాపాడేలా మాట్లాడాలి. పాకిస్థాన్ మీదా ప్రేమ ఉంటే అక్కడికే వెళ్లిపోవాలి అనే మాట విషయంలో – పాకిస్థాన్ కి అనుకూలంగా మాట్లాడే కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు అని మాత్రమే చెప్పాను. నేను చేసిన వ్యాఖ్యలకు జవాబుదారీతనంగా ఉంటాను. క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి అండగా నిలబడాలి. పాకిస్థాన్ కు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులకు మాత్రమే నేను చెప్పాను. వారు తమ వైఖరి మార్చుకుంటే మంచిదే కదా.. ఇది దేశం మొత్తం చేస్తున్న యుద్ధం. ఇలాంటి సమయంలో పాకిస్థాన్ కి మద్దతుగా మాట్లాడడం తప్పు అని మాత్రమే చెప్పాను. ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ వరకూ వచ్చాయని గుర్తుంచుకోవాలి ఎవరి పని వారు శ్రద్ధగా, నిబద్ధతతో జాతి ప్రయోజనాల కోసం చేసుకోవాలి. దేశాన్ని ప్రేమించాలి. ఉద్రికత్త పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో సహా అన్ని రాష్ట్రాలూ కేంద్రానికి మద్దతుగా నిలబడతాయి. ఈ రోజు మాక్ డ్రిల్ దేశవ్యాప్తంగా జరుగుతోంది. ఎవరికి వారు బాధ్యతతో మాట్లాడాలి. సోషల్ మీడియాలో సైతం జాగ్రత్తగా ప్రవర్తించాలి. ఏ మాత్రం ఇష్టానుసారం మాట్లాడినా చట్ట ప్రకారం చర్యలుంటాయి. కేవలం ఇది సరిహద్దుల్లో జరుగుతున్న వ్యవహారం కాదు. ఆంధ్రప్రదేశ్ కు కూడా 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ప్రమాదం ఎటు వైపు నుంచి అయినా మన మీదకు వచ్చే అవకాశం ఉంది. గతంలో ఘాజీ లాంటి సబ్ మెరైన్లు విశాఖ తీరం వరకు వచ్చాయంటే దాని అర్థం... మనకు ప్రమాదం అన్ని వైపుల నుంచి పొంచి ఉంది. కాబట్టి ప్రజలంతా నిరంతరం అప్రమత్తంగా ఉండటం ప్రధానం. అందులోనూ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరింత జాగ్రత్త అవసరం" అన్నారు.

# పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

**గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి -పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం**

అమరావతి **మే 07ఆంధ్ర ప్రగతి :** మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు– నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు– పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ– అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు– నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు– పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా




గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ–లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు– కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు– మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

# నైపుణ్యంతో నాణ్యమైన సేవలు



**(మొదటి పేజీ తరువాయి)**
నేను కూడా నిత్యం మెరుగైన సేవలందించేందుకు అవసరమైన సామర్థ్యాల పెంపుపై దృష్టి పెడతాను. కొత్త విషయాలు నేర్చుకుంటా. టెక్నాలజీ గురించి తెలుసుకుంటా. సాంకేతికత ద్వారా పాలనతో ఎలాంటి మార్పులు తేవచ్చనేది తెలుసుకుంటాను. ప్రతి ఉద్యోగి శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా, నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందిస్తామని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన నివేదికలు ఒకటి జూన్ నాటికి, మరొకటి సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు.
కీలక విధానాలైన జీరో పావర్టీ పీ4, జనాభా నిర్వహణ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపులు మే 9తో పూర్తవుతాయని అధికారులు చెప్పారు. నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్లు నెలకొల్పేందుకు 143 స్థలాలు గుర్తించారు. జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన రాష్ట్రస్థాయి కమిటీ వేస్తారు. దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, సాధికార బృందాలతో పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

**జనాభా సమతుల్యతే లక్ష్యం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జనాభా నిర్వహణ విధానం తీసుకొస్తున్నారు. జనాభా సమతుల్యత అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకువస్తోంది. జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది. మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసింది. అలాగే ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు ఇచ్చింది. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి వాటి ఆధారంగా విధానం రూపొందిస్తామని అధికారులు చెప్పారు.

సమీక్షా సమావేశంలో ముందుగా ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగింది. ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులపై ముఖ్యమంత్రి ప్రశంసించారు. పహల్గాం దాడికి ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం గట్టి సమాధానం ఇచ్చిందన్నారు.

**ఆపరేషన్ సిందూర్**
**తాజా పరిణామాల నేపథ్యంలో సిఎం సమీక్ష**

ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు, సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్, వైద్య ఆరోగ్య, పర్యాటక, దేవదాయ, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇక, ఆన్ లైన్ విధానంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ పోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు రివ్యూకు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడం పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్...

**22 మంది మావోలు మృతి**

**మే 07ఆంధ్ర ప్రగతి :**
తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో ఈ ఉదయం భద్రతా బలగాలు మరియు మావోయిస్టుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మరణించినట్లు అధికార వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), కోబ్రా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) కు చెందిన బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ఈ కీలక ఆపరేషన్‌ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీ) వివేకానంద సిన్హా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందరరాజ్ లు ఎప్పటికప్పుడు ఆపరేషన్ పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలోని బలగాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో బలగాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# దేశ వ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ ప్రారంభం

న్యూఢిల్లీ, **మే 07ఆంధ్ర ప్రగతి :**
పాకిస్థాన్ తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ... ఒకవేళ యుద్ధం వస్తే ప్రజలంతా ఎతమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలనే విషయంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దేశ వ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ ప్రారంభమయింది. 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట చేపట్టిన ఈ మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలయింది. దాదాపు 50 ఏళ్ల తర్వాత ఈ మాక్ డ్రిల్ ను దేశంలో చేపట్టారు. దేశ వ్యాప్తంగా మొత్తం 244 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ జరుగుతోంది.
తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే హైదరాబాద్, విశాఖపట్నంలో మాల్ డ్రిల్ జరుగుతోంది. హైదరాబాద్ లో సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్, డీఆర్డీవో, మౌలాలిలో మాక్ డ్రిల్ కొనసాగుతోంది. విశాఖలో రెండు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ జరుగుతోంది.

# శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

**మరోమారు విచారణకు ఆదేశాలు**

న్యూఢిల్లీ, **మే 07ఆంధ్ర ప్రగతి :**
ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టింది. 3 నెలల్లో మరోసారి విచారణ జరపాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు మంగళవారం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితులైన గాలి జనార్దనరెడ్డితో పాటు– బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడేళ్లు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్షను మినహాయింపునిచ్చారు.

# సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

**అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్**

హైదరాబాద్, **మే 07ఆంధ్ర ప్రగతి :**'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 8 మే 2025

# పాక్ ఉగ్ర మూకల పై మెరుపుదాడి

**మే 07ఆంధ్ర ప్రగతి :** పహల్గామ్‌లో 26 మంది అమాయక పౌరుల మృతికి కారణమైన దాడికి ప్రతిచర్యగానే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది.

అధికార వర్గాల సమాచారం ప్రకారం.. జైషే మహమ్మద్‌కు బలమైన పట్టున్న బహావల్పూర్, లష్కరే తోయిబా కీలక కేంద్రమైన మురిడ్కేలోని మసీద్ వా మర్కజ్ తైబాపై జరిగిన దాడుల్లో అత్యధికంగా నష్టం వాటిల్లింది. ఈ రెండు ప్రాంతాల్లోనే సుమారు 25 నుంచి 30 మంది చొప్పున ఉగ్రవాదులు హతమైనట్లు అంచనా. మురిడ్కేలోని స్థావరం పాకిస్థాన్‌లో 'ఉగ్రవాద నర్సరీ'గా, లష్కరే సైద్ధాంతిక ప్రధాన కార్యాలయంగా దీర్ఘకాలంగా పరిగణిస్తున్నారు. లక్షిత దాడులకు గురైన ఇతర ప్రాంతాల్లో మృతుల సంఖ్యను నిఘా సంస్థలు ఇంకా ధ్రువీకరిస్తున్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం మొత్తం 80 నుంచి 90 మంది ఉగ్రవాదులు హతమై ఉంటారని భావిస్తున్నారు.

ఈ దాడుల్లో ఉగ్రవాదులను సరిహద్దు దాటించేందుకు వినియోగించే లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలు, యువతను ఉగ్రవాదం వైపు మళ్లించే కేంద్రాలు ధ్వంసమైనట్లు సమాచారం. ఐక్యరాజ్యసమితి ఆంక్షలు విధించిన జైషే మహమ్మద్, లష్కరే తోయిబా సంస్థలే ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి.

దాడుల అనంతరం, భారత సైన్యం 'ఎక్స్'లో ఒక వీడియోను విడుదల చేస్తూ 'న్యాయం జరిగింది' అని ఓ సందేశాన్ని పోస్ట్ చేసింది. అయితే, ఈ దాడులను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఇది 'నిస్సిగ్గుగా చేసిన యుద్ధ చర్య' అని అభివర్ణించింది. ఈ దాడుల్లో ఒక చిన్నారితో సహా ఎనిమిది మంది పౌరులు మరణించారని ఆరోపించింది.




లక్షిత దాడులకు గురైన ఇతర ప్రాంతాలలో జైషే మహమ్మద్‌కు చెందిన తెహ్రా కలాన్‌లోని సర్జల్, కోట్లీలోని మర్కజ్ అబ్బాస్, ముజఫరాబాద్‌లోని సయ్యద్నా బిలాల్ క్యాంప్ ఉన్నాయి. అలాగే, లష్కరే తోయిబాకు సంబంధించిన బర్నాలాలోని మర్కజ్ అహ్లే హదీస్, ముజఫరాబాద్‌లోని శ్వవాయ్ నల్లా క్యాంప్‌లపై కూడా దాడులు జరిగాయి. హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన కోట్లీలోని మకజ్ రహీల్ షాహిద్, సియాల్‌కోట్‌లోని మెహమూనా జోయా శిక్షణ కేంద్రాలు కూడా ధ్వంసమైన వాటిలో ఉన్నాయి.

మొత్తం తొమ్మిది లక్షిత స్థావరాల్లో నాలుగు పాకిస్థాన్ భూభాగంలో ఉండగా, మిగిలిన ఐదు పీవోకేలో ఉన్నాయి. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని అధికారులు స్పష్టం చేశారు. అయితే, ఉగ్రవాద శిక్షణ మౌలిక సదుపాయాలకు పాక్ సైన్యం, ఐఎస్ఐ, స్పెషల్ సర్వీసెస్ గ్రూప్ (ఎస్ఎస్‌జీ) వర్గాలు మద్దతునిస్తున్నాయని ఆరోపణలున్నాయి.

ఈ దాడుల అనంతరం, పాకిస్థాన్ దళాలు జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ), అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ) వెంబడి భారీగా కాల్పులకు, మోర్టార్ల దాడులకు తెగబడ్డాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు భారతీయ పౌరులు మరణించినట్లు అధికారులు తెలిపారు. భారత భద్రతా దళాలు కూడా దీటుగా స్పందించాయి. తాజా సమాచారం అందేసరికి ఇరువైపులా కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి పరిస్థితి వివరించిన ప్రధాని మోదీ



పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు బుధవారం తెల్లవారుజామున కచ్చితమైన దాడులు నిర్వహించాయి. ఈ కీలక పరిణామం అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్యకు సంబంధించిన వివరాలను ప్రధాని రాష్ట్రపతికి వివరించారు.ఈ దాడుల్లో భాగంగా, పాకిస్తాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం) వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది కీలక స్థావరాలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ధ్వంసం చేసిన వాటిలో ఉగ్రవాద సంస్థల ప్రధాన కార్యాలయాలు, శిక్షణా కేంద్రాలు కూడా ఉన్నాయని తెలిసింది. భారతదేశంపై ఉగ్రదాడులకు ప్రణాళికలు రచించడం, వాటిని నిర్దేశించడం వంటి కార్యకలాపాలు ఈ కేంద్రాల నుంచే జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతోనే సైన్యం ఈ దాడులు చేపట్టింది. రెండు వారాల క్రితం జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఒక నేపాల్ దేశస్థుడితో సహా 26 మంది అమాయక పౌరులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటన జరిగిన అనతికాలంలోనే భారత సాయుధ దళాలు ఈ ప్రతిదాడులకు దిగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదని భారత్ మరోసారి స్పష్టం చేసినట్లయింది.

## జైషే చీఫ్ మసూద్ అజార్ సోదరి, బావ సహా 10 మంది కుటుంబ సభ్యుల మృతి



కుటుంబ సభ్యులు చనిపోయినట్టు మసూద్ అజార్ స్వయంగా చెప్పినట్లు బీబీసీ ఉర్దూ కథనం

పాకిస్థాన్ భూభాగం మరియు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా భారత భద్రతా దళాలు ఈ తెల్లవారుజామున దాడులు చేపట్టాయి. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన ఈ చర్యల్లో జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మసూద్ అజార్ కుటుంబ సభ్యులు మరణించినట్లు వార్తలు వెలువడుతున్నాయి.

తెల్లవారుజామున 1.05 గంటల సమయంలో, పాకిస్థాన్ మరియు పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత వైమానిక దళాలు క్షిపణులతో విరుచుకుపడ్డాయి. జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన స్థావరాలను ఈ దాడుల్లో లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా, పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో భారత సైన్యం జరిపిన దాడుల్లో జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు చెందిన 10 మంది కుటుంబ సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో మసూద్ సోదరి, బావ, మేనల్లుడు సహా 10 మరణించారు.ఈ దాడుల్లో తన కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులతో పాటు నలుగురు సహాయకులు కూడా మరణించారని మసూద్ అజార్ స్వయంగా పేర్కొన్నట్లు బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించాయి. ఈ వార్త ఉగ్రవాద వర్గాల్లో తీవ్ర కలకలం రేపినట్లు సమాచారం.

## ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక
## తెరవెనక పనిచేసిన ఎన్‌టిఆర్‌వో సంస్థ

పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న వేళ లక్ష్యాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో కీలక పాత్ర ఎవరన్నది చర్చ సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక ఉన్న ఏజెన్సీ ఏంటి? అనే విషయాలపై చర్చ సాగుతోంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు 30 మంది ఉగ్రవాదులను మట్టు బెట్టింది. బుధవారం తెల్లవారుజామున భారత సాయుధ దళాలు బహవల్‌పూర్‌లోని జైష్-ఎ- మొహమ్మద్ బలమైన స్థావరం, మురిడ్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. అయితే, పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు దాక్కున్న ప్రదేశాలను భారతదేశం ఎలా ట్రాక్ చేసిందన్న ప్రశ్న ఉదయిస్తోంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో దాక్కున్న ఉగ్రవాదులను జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ ఎన్‌టిఆర్‌ఓ గుర్తించింది. వారి స్థానాల గురించి నిఘా సమాచారాన్ని అందించింది. భారత దాడుల్లో అనేక మంది అగ్ర ఉగ్రవాద కమాండర్లు మరణించి ఉండవచ్చని భారత సైన్యం




అంచనా వేస్తోంది.ఎన్‌టిఆర్‌వో అనేది 2004లో స్థాపించబడిన భారతదేశ సాంకేతిక నిఘా సంస్థ. ఇది జాతీయ భద్రతా సలహాదారు, ప్రధాన మంత్రి కార్యాలయం కింద పనిచేస్తుంది. అధునాతన సాంకేతిక నిఘాను సేకరించడం, భారతదేశ జాతీయ భద్రతను కాపాడటంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ బెదిరింపులు, సరిహద్దు ముప్పులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కిక్ష అత్యాధునిక సాంకేతికత పరికరాలను ఉపయోగించడం వలన ఉగ్రవాదులను ట్రాక్ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

# చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు
# వ్యోమికా సింగ్...సోఫియా ఖురేషి



జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు- తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా అధికారులు ఎవరన్నది ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానికి రంగంలో ఎంతో పేరు పొందారు. హై-రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు



పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.

## లంకాదహనంలాగా సైన్యం దాడులు
### ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్




ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు-బెట్టినట్లు- పేర్కొన్నారు. శత్రువకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.

# మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

## -జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 07:** స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా డిఆర్ఓ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటిషర్ల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దురాగతాలను తెలుసుకొని వాటిని అరికట్టడానికి అందరినీ ఏకీకృతం చేసి బ్రిటిషర్ల పైకి విప్లవాన్ని ప్రారంభించారన్నారు. ఈ విప్లవ పోరాటంలో ఎందరో విప్లవ యోధులు వారికి చేయుతగా నిలవడంతో బ్రిటిషర్లపై పలు దఫాలుగా దాడి చేశారని తెలిపారు. ఇదే సమయంలో సీతారామరాజు ఆచూకీ కోసం బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలోని గిరిజనులను లెక్కలేని ఇబ్బందులకు గురిచేయడంతో తన వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదని 1924వ సంవత్సరం మే నెల 7వ తేదీన మంప ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సైనికులు బంధించారన్నారు అనంతరం కొయ్యూరు సైనిక శిబిరంలో మేజర్ గుడాల్ వారిని కాల్చి చంపడం జరిగిందన్నారు. 1922 నుండి 1924 వరకు రెండు సంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్రం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను విడిచిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అలుపెరుగని పోరాట స్ఫూర్తిని జీవితంలో అవలంబించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని డిఆర్ఓ సూచించారు

# అహోబిలం దేవస్థాన పరిసరాలలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ.




**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ మే 07:** గృహ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా పోలీసు అధికారి అధిరాజ్ సింగ్ రాణా, మార్గదర్శకత్వంలో, అల్లగడ్డ డీఎస్పీ శ్రీ కె. ప్రమోద్ నేతృత్వంలో అహోబిలం దేవస్థాన పరిసరాలలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ డ్రిల్ అహోబిలం దేవస్థానం సిబ్బంది, పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్య విభాగం సమన్వయంతో నిర్వహించబడింది. విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించేందుకు వివిధ విభాగాల సహకారంతో ఎలా స్పందించాలో ఈ డ్రిల్ ద్వారా ప్రదర్శించబడింది. ఈ మాక్ డ్రిల్ లో భాగంగా ఉగ్రదాడులు, అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై భక్తులకు మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించబడింది. పోలీసు సిబ్బంది ప్రజలను రహదారులపై నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గృహ నివాసితులు ఇళ్లలోనే ఉండాలి, గ్యాస్ స్టౌవ్, విద్యుత్ లైట్లు ఆఫ్ చేసి సురక్షితమైన ప్రదేశాల్లో తలదాచుకోవాలని సూచించబడింది.

ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తుల సమయంలో అన్ని శాఖల సమన్వయం మరియు సిద్ధత పట్ల విశ్వాసం పెరిగింది.

# ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి చేపట్టిన ఆపరేషన్ సింధూర్ చరిత్రాత్మకం.

## -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నెం సుబ్బారెడ్డి.



**ఆంధ్ర ప్రగతి డోన్ మే 07:** పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి ఆపరేషన్ సింధూర్ విజయవంతం తో ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి చేపట్టిన ఆపరేషన్ సింధూర్ చరిత్రాత్మకమని, ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసిన భారత సైన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశం వైపు చూడాలంటే ఇతర దేశాలకు వణుకు పుట్టించేలా చేసిందని, ఇది ఆరంభం మాత్రమే అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉంటామని. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి విరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందామని అన్నారు. అదేవిధంగా భారతదేశానికి అండగా ఉన్నా దేశాలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా టిడిపి నాయకులు ఖాజా పుట్టినరోజు వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:** నంద్యాల తెలుగుదేశం పార్టీ 27 వార్డు టిడిపి నాయకులు ఖాజా పుట్టినరోజు వేడుకలను నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొనడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఖాజా తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఖాజా ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు అలాగే ఖాజా గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో పనిచేసే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:** వేసవి సెలవులలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత, మోడల్ పాఠశాల తదితర పాఠశాలలో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమెడియన్ క్లాసెస్ తీసుకొని బోధిస్తున్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బేరి మాధవస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విపరీతమైన ఎండలు ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లి భోధన చేస్తూ ఉన్నారని తెలిపారు. పాఠశాల విద్య వెకేషన్ డిపార్ట్మెంట్ కావున ఎఫ్ఆర్ 82 ప్రకారం పని చేసే ఉపాధ్యాయులకు సంపాదిత చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర కౌన్సిలర్ కె. గోవింద నాయక్, అవుకు మండలం అధ్యక్షులు ఎం. పోలియ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఆకస్మిక విపత్తులపై మాక్ డ్రిల్ నిర్వహించండి.

## -మాక్ డ్రిల్ పై సమీక్షా సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.
## -రామ్ నాథ్ థియేటర్ సర్కిల్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణ.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 07:** భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలలో మాక్ డ్రిల్ నిర్వహణపై సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ మాక్ డ్రిల్ అనేది ఉగ్రవాద దాడులు, ప్రకృతి వైపరీత్యాలు లేదా సామూహిక ప్రమాదాల వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్ఓ రామునాయక్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వైద్య శాఖ వారిని 108 వాహనాలు, స్ట్రెచర్స్ అత్యవసర మెడికల్ అధికారులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మాక్ డ్రిల్స్ విపత్తు నిర్వహణ ప్రమాదం సంభవించినప్పుడు ఏ రీతిలో అనుసరిస్తామో అదే రీతిలో నిర్వహించాలని అగ్నిమాపక సిబ్బంది ఆదేశించారు. విపత్తు ఎదుర్కొనే సమయంలో ప్రజలంతా ఒకే చోట గుమ్మికూడకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలు పాఠశాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, ప్రజా స్థలాల్లో నిర్వహించడం తద్వారా అందరూ విపత్తు సమయంలో సరైన చర్యలు తీసుకోగలరన్నారు. రామ్ నాథ్ థియేటర్ సర్కిల్ లో మాక్ డ్రిల్స్ నిర్వహణ

బుధవారం నంద్యాల పట్టణంలోని రామ్ నాథ్ సెంటర్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు మరియు ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమం సంబంధిత అధికారులు కన్నులకు కట్టినట్లుగా చూపించారు. మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితులను అనుకరించే సాంకేతిక శిక్షణా కార్యక్రమని ఈ తరహా మాక్ డ్రిల్స్ విపత్తులు లేదా అత్యవసర సంఘటనల సమయంలో సన్నద్ధతను పెంచడానికి ఉపకరిస్తుందన్నారు. భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, ఉగ్రవాద దాడులు వంటి సంఘటనలను అనుకరిస్తూ, ప్రజలు, సంస్థలు, అధికారులు ఎలా స్పందించాలో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగు పడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గందరగోళానికి గురి కాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, తలను కాపాడుకోవడం వంటి టెక్నిక్‌లను నేర్చుకోవచ్చన్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపక దళం, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయి, ఇది వాస్తవ సంఘటనల్లో సమర్థవంతమైన రక్షణ చర్యలకు దోహదపడుతుందన్నారు. మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్తులో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పట్టణ తాసిల్దార్లు, సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ మే 07:** మే 7న జాతీయ గీతం రచయిత శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి మరియు స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మన జాతీయ గీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి మరియు స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. 1) భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మే 7, 1861 జన్మించారు. ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి గా పేరుగాంచిన మహానుభావులు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. దేశభక్తి గీతాలను పాడాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన "జనగణమణ" ను జాతీయ గీతంగా ప్రకటించారు. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా ,గొప్ప మానవతావేత్తగా ఠాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. మాతృభూమి, మానవసంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, 1941 ఆగష్టు 7న మరణించాడు. 2) భారత స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు జూలై 4, 1897 జన్మించారు. ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్ర్యం వస్తుందని నమ్మి , దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. ఆదివాసులతో కలిసి బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీ కొట్టాడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే 1924 మే 7 అల్లూరి సీతారామరాజు అమరవీరుడయ్యాడు. శ్రీ సీతారామరాజు మరణించినా అతడు రగిలించిన విప్లవాగ్ని చల్లారలేదు. రా తమ్ముడూ! వీరుడు మరణింపడు. విప్లవానికి పరాజయం లేదు. చిందిన వీరుని రక్తం చిరకాలము ప్రవహిస్తూ ఉంటుందని మన్యం వీరులు బ్రిటిష్ వారి పై యుద్ధం కొనసాగించారు. ఇలాంటి మహనీయులైన స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్తలు డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# హజ్ కమిటీ ద్వారా విస్తృత సేవలు

## రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష

**ఆంధ్ర ప్రగతి అమరావతి మే 07:**



ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ద్వారా హజ్ యాత్రికులకు అవసరమైన వివిధ సేవలను విస్తృతంగా అందించాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో ఉన్న మైనార్టీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన హాజీ షేక్ హసన్ భాష మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు కు చెందిన షేక్ హసన్ భాషను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హజ్ కమిటీ చైర్మన్ గా నియమించిన విషయం తెలిసిందే. హజ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన, వెళ్తున్న యాత్రికులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, హజ్ కమిటీ ద్వారా యాత్ర పూర్తి అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షిస్తూ ఉండాలని హజ్ కమిటీ చైర్మన్ కు మంత్రి ఫరూక్ సూచించారు. మిగిలిన దశల్లో హజ్ కు వెళ్లే వారి పర్యటనలకు సంబంధించిన వివరాలను, ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై మైనారిటీ శాఖ అధికార యంత్రాంగం, హజ్ కమిటీకి సంబంధించిన బృందం సంయుక్తంగా కార్యాచరణ బద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా, మంత్రి ఫరూక్ సలహాలు సూచనలతో హజ్ కమిటీ ద్వారా విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# డాక్టర్ రవికృష్ణకు దివ్యాంగుల ఆత్మీయ సత్కారం

## -దివ్యాంగుల సంక్షేమానికి కృషిని కొనసాగిస్తాం: డాక్టర్ రవి కృష్ణ.

## - దివ్యాంగులకు డాక్టర్ రవి కృష్ణ సేవలు ప్రశంసనీయం: జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 07:**




డాక్టర్ రవి కృష్ణ కు ఆత్మీయ సత్కారం చేస్తున్న
నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు.

నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోబడినందుకు, గత నెల 16వ తేదీన కందుకూరి వీరేశలింగం జయంతి,తెలుగు నాటక రంగ దినోత్సవం కార్యక్రమంలో విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం అందుకున్న డాక్టర్ రవి కృష్ణను నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో, జ్ఞాపిక తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత పాతిక సంవత్సరాలుగా దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సంక్షేమానికి నిరంతర కృషి చేస్తున్నామని, దివ్యాంగులకు సేవలను జీవితాంతం కొనసాగిస్తామని అన్నారు.అధ్యక్షుడు రమణయ్య,ప్రధాన కార్యదర్శి రామలింగం మాట్లాడుతూ డాక్టర్ రవి కృష్ణ సుదీర్ఘకాలంగా దివ్యాంగుల సంక్షేమానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమని,వారి సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ రవి కృష్ణకు కళా రంగ సేవలకు రాష్ట్రస్థాయి కందుకూరి పురస్కారం,గతంలో కళా రత్న హంస పురస్కారం,సామాజిక సేవలకు ఐఎంఎ జాతీయ సేవా పురస్కారం అందుకోవడం దివ్యాంగులకు సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పి.వి.రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,వెంకటరావు, రంగస్వామి,అవుకు రంగడు,సంయుక్త కార్యదర్శులు మధు కుమార్, ఇంతియాజ్, వీరభరతుడు, దివ్యాంగుల ఉద్యోగ విభాగం కన్వీనర్ రామ కిషోర్, మహిళా విభాగం కన్వీనర్లు కళ్యాణి, రమజాబి , కార్యాలయ కార్యదర్శి అలా మధు, కార్యవర్గ సభ్యులు చలపతి, శ్రీనివాసులు, దుర్గారావు, కిరణ్ కుమార్, నబి రసూల్ దివ్యాంగుల సంక్షేమ సంఘం శ్రేయోభిలాషులు పోసిన సుబ్బారావు,తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి చింతమాని లాలిస్వామి, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:**




దేశం సుభిక్షంగా ఉండాలని నూనె పల్లె శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మహా కుంభాభిషేకం,సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించినట్లు కాల్వ విజయశేఖర్ పేర్కొన్నారు.ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వైభవంగా నిర్వహించారు.నూనె పల్లె లో గత మూడు రోజులుగా సోమవారం నుంచి బడా వారం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తితో పూజలు నిర్వహించారు.సోమవారం ఉదయం మహిళలు శివాలయం నుంచి కుంభాలతో నీళ్లు తీసుకొని అమ్మవారి దేవస్థానానికి తీసుకొని వచ్చారు.అనంతరం గణపతి పూజతో ప్రారంభించి పుణ్యాహవాచానం, పంచగవ్య మేళన, ప్రోక్షణ,రక్షా బంధనం,ఋత్విక్ వరూ ణం,కలశ స్థాపన,మహా మంగళహారతి ఇచ్చారు.సాయంత్రం ప్రదోషపూజ, అంకురా రోపణం ,అగ్ని ప్రతిష్ఠాపన,దీక్షా హోమం,గణపతి హోమం,లక్ష్మి గణపతి హోమం, అష్ట గణపతి హోమం,చతుర్వేద స్వస్తి,మహా మంగళహారతులు ఇచ్చారు.మంగళ వారం లఘురుద్ర పారాయణం,దీక్షా హోమం,చండీ హోమం,బిల్వార్చన చేశారు,సాయంత్రం ప్రదోష పూజ,రుద్ర హోమం,సుదర్శన హోమం,లక్ష్మి నారాయణ హోమం,దీక్షా హోమం,చతుర్వేద స్వస్తి,మహా మంగళ హారతులు ఇచ్చారు.బుధవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి పురస్కరించుకొని 1500 కళాశాలతో మహా కుంభాభిషేకం, సహస్ర ఘట్టాభిషేకం నిర్వహించారు.అమ్మవారికి 108 కళాశాలతో మహా కుంభాభిషేకం,ఆలయ శిఖరానికి సహస్ర ఘట్టాభిషేకం కు పెద్ద ఎత్తున భక్తులు సంప్రదాయ దుస్తులతో వచ్చి కనులారా వీక్షించారు.అనంతరం మూల మంత్రం హోమం,మండపం హోమం,జయాదులు, బలిహారణ, మహా పూర్ణాహుతి ,మహిళలతో కుంకుమార్చన,మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.సాయంత్రం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి గ్రామోత్సవం,దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సంఘం,కమిటీ మెంబర్లు గత నెలరోజులుగా కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.కొత్తా సుబ్రమణ్యం,మారం నాగరాజు,మారం శ్రీనివాసులు,మాలేపాటి రఘువీర కుమార్,గుబ్బా రజనీ కాంత్, శ్రీ కాకుల రంజిత్ కుమార్,కేతపల్లె కిషోర్ బాబు, గూటూరు సుమంత్, పోలేపల్లె వెంకట సుబ్బయ్య,అలవాల రఘురామయ్య లు పాల్గొన్నారు.



# వికేసి ఫ్రైడ్ మాల్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 07:**

నంద్యాల పట్టణం బైరమల్ స్ట్రీట్ నందు వికేసి ఫ్రైడ్ మాల్ ప్రారంభించిన ఎన్ ఎండి ఫయాజ్‌మాల్ యజమానులు వికేసి ప్రోప్రైటర్ రఫీ ని అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందాలని పట్టణ ప్రజలకు సరసమైన ధరలకు మంచి వస్తువులను అందజేస్తున్న షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ అఫ్జల్ మరియు వార్డు ప్రజలు తెలుగుదేశం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎస్ ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ నియోజకవర్గం నకు ఒక వరం.

## -మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి మార్కాపురం మే 07:**






మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారు ఈరోజు తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు టోల్గేట్ వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నూతన ఎమ్ ఎస్ ఎమ్ ఈ ఇండస్ట్రియల్ పార్క్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఇండస్ట్రియల్ పార్క్ నియోజకవర్గానికి ఒక వరమని మొదటిగా 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తారని దీనిని 100 ఎకరాలకు విస్తరించవచ్చు అని మొదటిగా 15 కోట్లతో ఈ పార్కును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మార్కాపురంలోని ఎస్టేట్లో ఏ రకంగా పరిశ్రమలు ఏర్పాటు చేశారో అదేవిధంగా ఈ పార్క్ ని అభివృద్ధి చేస్తామని ఇండస్ట్రియల్ పార్కులో వివిధ రకాల పరిశ్రమలు త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని తద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు వందల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించబోతున్నాము అని అన్నారు. అదే రకంగా రిలయన్స్ సంస్థ వారు 1500 కోట్ల రూపాయలతో త్వరలో నియోజకవర్గంలో ప్లాంట్ నెల కల్పబోతున్నారని తద్వారా రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల కౌలు లభించబోతోందని వందల సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయని వేల సంఖ్యలో పరోక్ష ఉపాధి కల్పించబోతున్నామని అన్నారు. ఇక్కడి నుండి రామాయంపట్నం పోర్టు 100 కిలోమీటర్లు, ఎయిర్పోర్టు సుమారు 150 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నాయని ఈ ప్రాజెక్టు కూడా నేషనల్ హైవే పక్కనే ఉందని అందువల్ల ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ పారిశ్రామిక వాడలో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ అధికారులు, తర్లుపాడు మండల ప్రజలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతు కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు పై అవగాహన

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 07:**




డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యఅతిథి కొచ్చెరువు ఎంపీటీసీ వెంబర్లక్ష్మీనారాయణ హాజరయ్యారు. బుధవారం రోజు డోన్ తాలూకా వ్యవసాయ కార్మికుల సంక్షేమ సంఘం కన్వీనర్ కొచ్చెరువు కేపీ రంగన్న యాదవ్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు పై అవగాహన కార్యక్రమం అంబేద్కర్ విగ్రహ ఆవరణ నందు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీ దళిత సంఘాల నాయకులు మధు శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ నాగరాజు మాట్లాడుతూ..నిరుపేద వ్యవసాయ కూలీలు రేషన్ కార్డు కలిగి ఉన్నవారు మరియు మహిళలు వికలాంగులు వయోవృద్ధులు దారిద్ర రేఖకు దిగువగా ఉన్న నిరుపేదలు ఉచిత న్యాయ సేవలు పొందడానికిమండల న్యాయ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని న్యాయవాదితో సంబంధం లేకుండా నేరుగా లీగల్ లిటిల్ క్యాంపింగ్ వారిని సంప్రదించి తగిన న్యాయ సేవలను ఉచితంగా ఎటువంటి రుసుము లేకుండా పొందవచ్చని అన్యాయానికి గురైన వారు మానసిక శోభకు గురి కాకుండా లీగల్ లిటరసీ క్యాంపు వారిని సంప్రదించి తగు న్యాయ సలహాలు సేవలు పొందవచ్చని మండల స్థాయి డివిజన్ సాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఉచిత సేవలు పొందడానికి మండలి సర్వీస్ కమిటీ వారిని సంప్రదించి తగు న్యాయం పొందాలని ఈ సందర్భంగా ఈ నాగరాజు న్యాయ విజ్ఞాన సదస్సుకు సంబంధించిన కొన్ని విషయాలను తెలియజేశారు మేడే కార్మిక దిన పురస్కరించుకొని ఏడు రోజులపాటు వివిధ రకాల కార్మికులను చైతన్యవంతులను చేసామని ఏడవ రోజు ముగింపు సందర్భముగా వ్యవసాయ రైతు కార్మికులను సాంఘిటిజం చేయాలనే ఉద్దేశంతో ఆఖరి రోజు వ్యవసాయ రైతు కార్మికులకు అవగాహన కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం డోన్ తాలూకా కన్వీనర్ జయ మనోజ్ చాముండేశ్వరి సూర్య పద్మావతి మాధవి లత కాల్వ ఓం నారాయణ ఊటకొండ చిన్న మద్దయ్య ధర్మవరం విజయుడు వ్యవసాయ రైతులు కూలీలు వ్యవసాయ మహిళా రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికోసం ఈ దీక్షలు ధర్నాలు.

**ఆంధ్రప్రగతి నంద్యాల మే 7:** ఏ రాజకీయ నాయకుడైనా ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రైతు కార్మిక యువజన విద్యార్థి మహిళా సమస్యల పరిష్కారం కోసం దేశం కోసం దేశ సమైక్యత సమగ్రత కోసం రాష్ట్రాల హక్కుల కొరకు అధికార పార్టీలు చేస్తున్న దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తారు కానీ నంద్యాలలో అందుకు విరుద్ధంగా ధర్నాలో దీక్షలు చేస్తున్నారు ఎవరికోసం ఈ దీక్షలు ధర్నాలు ఆమరణ దీక్షలు ప్రజల కోసమా సొంత ప్రయోజనాల కోసం అని నంద్యాల ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. నంద్యాల ప్రశాంత వాతావరణంలో ఆటోనగర్ భూకంపకోణం వైఎస్ఆర్ నగర్ మూడు ఎకరాల భూమి కబ్జాలు ప్రభుత్వ స్థలాలు కబ్జాలు మున్సిపల్ ఆఫీస్ వెనుక భూకబ్జాలు అందుకు అడ్డువచ్చిన వారి పైన దాడులు కేసులు చేస్తున్నవారు ఒకానొకప్పుడు సాధారణ మధ్యతరగతి ప్రజలే నేడు వారు ఈ దొంగలు చేసి కోటీశ్వరులు అయినారు కాదంటారా మా దగ్గర ఆధారాలు ఉన్నవి నేను 1981 నుండి విద్యార్థి యువజన కార్మిక సంఘాలను నిర్మించినాను పోరాటాలు చేసినాను సాధించినాను ప్రజా సమస్యల కొరకు ప్రజల హక్కుల కొరకు ప్రభుత్వంతో ప్రైవేట్ యాజమాన్యాలతో పోరాటాలు చేసిన ప్పుడు మీరందరూ సాధారణ మధ్యతరగతి వ్యాపారస్తులు నేను నంద్యాలలో కాటన్ మిల్స్ ఆయిల్ మిల్స్ రైస్ మిల్స్ దాల్ మిల్స్ సెంట్రల్ వేర్హౌస్ మార్క్ఫెడ్ టేక్కే మార్కెట్ యార్డ్ ఎలక్ట్రిసిటీ ట్రాన్స్పోర్ట్ ఇతర రంగాలన్నింటిలో సంఘాల నిర్మించి ప్రభుత్వంతో ప్రవేట్ యాజమాన్యాలతో వారి హక్కుల కొరకు పోరాటం చేశాను. అలాగే ప్రజా సమస్యల కోసం నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నంద్యాల ప్రాంతంలో అధిక వర్షాలు తుఫాను వచ్చినప్పుడు ముంపు ప్రాంతాల రక్షణ కొరకు రక్షణ కూడా నిర్మించాలని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని ఇలా అనేక పోరాటాలు చేశాను. ఆనాడు పోరాటాల సందర్భంగా వారందరూ కాటన్ మిల్స్ లలో జిన్నింగ్ ఆడించేవారు అలాగే ఇంకా కొందరు అధికార పార్టీ వారితో అధికారులతో చేతులు కలిపి భూకబ్జాలు చేసి ధనికులు అయినారు అయితే వారి ఇష్టం కానీ నంద్యాల ప్రశాంత వాతావరణ ము మీ గలాటాల ఘర్షణ కొరకు ధర్నాలు దీక్షలు చేయడము సరైనది కాదు చట్టపద్ధతుల్లో పోరాటాలు చేయాలి అంతేగాని అధికారం ఉందని ఆందోళన చేస్తే అధికారులే చట్ట పద్ధతిలో శిక్షలు వేస్తారు కలం ప్రజలకు మేలు చేకూర్చేదిగా ఉండాలి. అభివృద్ధి



కోసం కాదు అనేకమంది జర్నలిస్టులను చూశాను నిరంతరం ప్రజల కోసం పాటుపడేవారు తప్ప ఈ విధంగా అల్లర్లు గలాటాలు హత్యలు కబ్జాలు చేయడం చూడలేదు వినలేదు ఇటువంటిది ప్రశాంత వాతావరణము న్యాయశాఖ మంత్రి నియోజక వర్గంలో జరుగుతున్నందుకు మంత్రి సిగ్గుపడాలి ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాలకు రాకుండా పుట్టినరోజు వేడుకలు ఇతర దేశాల్లో జరుపుకున్నారు. ఇటువంటి పరిస్థితి మరొకసారి నంద్యాలలో జరగరాని నేలకు చరిత్ర ఉందని నంద్యాల నుండి పార్లమెంటు స్పీకర్ గా రాష్ట్రపతిగా సంజీవరెడ్డి ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావు హోం మంత్రిగా పెండేకంటి వెంకటసుబ్బయ్య ఎన్నికైన చరిత్ర ఉందని తెలియజేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి

# పది, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నగదు బహుమతులు

**అమరావతి, మే 07ఆంధ్ర ప్రగతి :**
ఏపీలో ఇటీవల విడుదలైన పది, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు వారికి ప్రోత్సాహకాలను అందించింది. సాంఘిక సంక్షేమ గురుకులాలు, వసతిగృహాలు, గిరిజన సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల నుంచి ఆయా విభాగాల వారీగా రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.20 వేలు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేల చొప్పున ఇచ్చారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత శాఖల మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గుమ్మిడి సంధ్యారాణి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి



డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాలల్ని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతిభ ఎవరి సొంతమూ కాదన్న ఆయన.. కష్టపడితే ఎవరైనా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో -టె-న్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రభుత్వం సిలబస్ తగ్గించి గుణాత్మక విద్యను అందించాలని సంకల్పించిందని డోలా అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్ని మరమ్మతులు చేసేందుకు, ఆధునీకరించేందుకు సీఎం చంద్రబాబు రూ.143 కోట్లు- మంజూరు చేశారని తెలిపారు. ఐఐటీ-, నీట్ వంటి పోటీ- పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఎక్స్‌లెన్సీ కేంద్రాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10కి పెంచుతామని తెలిపారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో శత శాతం వచ్చేందుకు అధికారులు కృషి చేయాలని.. అక్టోబరు నుంచి కాకుండా జులై, ఆగస్టు నుంచే ట్యూటర్లను పెడతామని చెప్పారు. విద్యార్థులకు త్వరలో కాస్మోటిక్స్ కిట్స్ ఇవ్వబోతున్నామని, వంట సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వబోతున్నామని చెప్పారు. నూతన విద్యా సంవత్సరం నుంచి హాస్టళ్లకు, పాఠశాలలకు ప్రభుత్వం నాణ్యమైన బియ్యం ఇవ్వబోతోందన్నారు. అనంతరం మహిళా, శిశుసంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో గురుకులాలను ఎన్టీఆర్ ప్రవేశపెడితే.. వాటిని చంద్రబాబు పూర్తిగా ఆధునీకరించారన్నారు.

# ఆపరేషన్ సిందూర్ పై హర్షం వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు, మే 07ఆంధ్ర ప్రగతి :**


జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో కౌంటర్ దాడి చేయడం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు... పాక్, పీవోకేలోని 9 ప్రాంతాల్లో భారత్ ఆర్మీ మెరుపు దాడులు చేయడం తో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని, అందులో కీలక ఉగ్ర నేతలు హతమయారన్నారు.. పాక్ పై భారత్ జరిపిన దాడి ప్రతి భారతీయుడు హర్షించ దగ్గ విషయమని.. పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందన్నారు.. ఉగ్రవాదుల దాడిలో మరణించిన 26 మంది ఆత్మలు ఆపరేషన్ సింధూర్ తో శాంతించి ఉంటాయన్నారు..ఇక భారత్ పై ఎవరు దాడి చేయాలన్న భయపడేలా యుద్ధం చేస్తున్న ప్రధాని మోదీ కి ప్రతి భారతీయుడు అండగా నిలవాలన్నారు..

# శ్రీ మఠం పిఠాధిపతి కి తులాభారం

**మంత్రాలయం మే 07ఆంధ్ర ప్రగతి** :మంత్రాలయం మఠం బృందావనం శ్రీ గురురాఘవేంద్ర స్వామి మఠం పిఠాదిపతి శ్రీ సుభాదేంద్ర తీర్థ స్వామి కి తులాభారం నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రము మాజీ ఎమ్మెల్సి రామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి పిఠాధిపతికి కందిపప్పు, బియ్యం, గోడంబీ తదితర సరుకులతో తులాభారం చేశారు.అనంతరం రామకృష్ణ కుటుంబ సభ్యులకు పిఠాదిపతి శాలువతో సత్కరించి ఫలమంత్రక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు.



## పాకిస్థాన్ కు ముచ్చెమటలు పట్టించిన ఇండియన్ ఆర్మీ: -ఎమ్మెల్యే

**హొళగుంద మే 07ఆంధ్ర ప్రగతి :**


పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేసిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం చాలా సంతోషం అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాకిస్థాన్ కు ముచ్చెమటలు పట్టించిన ఇండియన్ ఆర్మీ కి అభినందనలు. ఉగ్రవాద ముకులపై ఇండియన్ ఆర్మీ తీసుకున్న నిర్ణయం సరియైనది.ఉగ్రవాదులు అనవసరంగా కాశ్మీర్ లోని పర్యాటకులు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు దాని ప్రతీకారంగా ఆర్మీ అధికారులు ఉగ్రవాదులుకు దీటుగా గట్టిగా సమాధానం చెప్పిన ఆర్మీ కేవలం సామాన్య పౌరులుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండగా ఉగ్రవాదులను మాత్రమే ఏరిపారేస్తుంది ఇండియన్ ఆర్మీ అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రూ.49వేల కోట్లతో రాష్ట్రంలో అభివృద్ధి

## -కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

**గుడివాడ మే 07ఆంధ్ర ప్రగతి** :రాష్ట్రవ్యాప్తంగా రూ.49వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. బుధవారం కృష్ణాజిల్లాలోని నియోజకవర్గాల అభివృద్ధిపై గుడివాడ ఆఫీసర్స్ క్లబ్ లో ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి, మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వాసంశెట్టి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో జరుగుతున్నాయన్నారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణంలో మనమందరం భాగస్వాములం కావాలని మంత్రి వాసంశెట్టి పిలుపునిచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజలకు నష్టం కల్గించే ఎటువంటి కార్యక్రమాన్నీ కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. ప్రజాశ్రేయస్సే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వెనిగండ్ల మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా గుడివాడ నియోజకవర్గంలో నాశనమైన వ్యవస్థలను గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గాల సమస్యలపై సమీక్షా సమావేశాలను నిర్వహించడం మంచి పరిణామమని అన్నారు.



పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధితో పాటు పామర్రు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నేత పిన్నమనేని బాబ్జి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, టీడీపీ నేతలు లింగం ప్రసాద్, సీహెచ్ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# భూమిని లాగేసుకున్న వైకాపా నేతలు

## పురుగులమందు డబ్బాలతో రైతు కుటుంబం ఆందోళన

ఒంగోలు, **మే 07ఆంధ్ర ప్రగతి :**మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం పురుగుల మందు డబ్బాలతో బోడపాడు రైతు కుటుంబం ధర్నా చేపట్టింది. తమ భూమిని గత వైసిపి ప్రభుత్వంలో వైసీపీ సర్పంచ్ బంధువులు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని బాధితులు వాపోయారు. భూమి విషయాన్ని అడిగితే తమపై దాడి చేశారని కన్నీటి సంద్రమయ్యారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ స్పందించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి పోయేది లేదని పురుగుల ముందు డబ్బాలతో బాధితులు అక్కడే బైఠాయించారు. రైతు కుటు-ంబం నిరసనకు తహశీల్దార్ చిరంజీవి స్పందించారు. కారకులకు నోటీ-సులిచ్చి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# ఆపరేషన్ సిందూర్ గర్వకారణం -హోంమంత్రి అనిత హర్షం

విశాఖపట్నం, **మే 07ఆంధ్ర ప్రగతి :**భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం విశాఖ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటముపై మరోసారి నిలిపిందని కొనియాడారు. పహల్గామ్ దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఉగ్రవాదానికి శాశ్వతంగా ముగింపు వచ్చే వరకు భారతదేశం తన ఆపరేషన్‌లను కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ ఇకనైనా చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం నిలిపివేయాలని, దేశ రక్షణలో ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చూపుతున్న కట్టు-దిట్టమైన విధానం అభినందనీయమని వంగలపూడి అనిత అన్నారు. కాగా ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన



సందర్భంగా ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. మహాత్మగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. భారత సైన్యానికి జాతీయ జెండాలతో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఏ సమయంలోనైనా యుద్ధం వచ్చే అవకాశం ఉందన్నారు. శాంతియుత దేశమైన భారతదేశంలో దుశ్చర్యలకు పాల్పడుతున్న వారికి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. భారత సైన్యానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. పహల్గామ్‌లో మతం ఆధారంగా 26 మంది పౌరులను చంపడానికి ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పీవోకేలోని 9 ఉగ్రవాద శిబిరాలపై వారి పౌరులకు హాని కలిగించకుండా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు భారత సైన్యాన్ని అభినందిస్తున్నామని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మెన్ ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంక దినకర్ అన్నారు. శాంతి కోసం ఉగ్రవాదులను నిర్మూలించడానికి మన సైన్యం ప్రయత్నాలకు నైతికంగా మద్దతు ఇవ్వడానికి మనం అందరం ముందుండాలని పిలుపిచ్చారు. భారతమాతా కీ జై ... జై హింద్... అంటూ ఆయన ట్వీట్ చేశారు.

# ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

## ఎక్స్‌లో వీడియో షేర్ చేసిన మంత్రి

అమరావతి, **మే 07ఆంధ్ర ప్రగతి :**పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు-, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్
'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

# పోలవరం బ్యాక్ వాటర్ ముప్ప తప్పించాలి

## టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

న్యూఢిల్లీ, **మే 07ఆంధ్ర ప్రగతి ::**కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ,
సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన



విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు.

# వైసీపీలో చేరిన ఏపీ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు...

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగన్

**మే 07ఆంధ్ర ప్రగతి :**
ఏపీ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు వైసీపీలో చేరారు. ఆయనకు జగన్ వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ... మాట తప్పని, మడం తిప్పని నాయకుడు జగన్ అని కితాబునిచ్చారు. జగన్ లాంటి వ్యక్తిని మళ్లీ సీఎం చేసుకువాలనే బలమైన సంకల్పంతో పార్టీ కోసం పని చేస్తానని చెప్పారు. కూటమి ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని బండి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పోలీసులకు సరెండర్ లీవులు ఇవ్వడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని అన్నారు. వైసీపీ ఎంప్లాయీస్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... జగన్ కు మద్దతుగా ఉద్యోగ సంఘాల నేతలు పార్టీలో చేరుతున్నారని చెప్పారు.



# ‘ఆపరేషన్ సిందూర్’ ఐపీఎల్‌పై చూపనుందా




2025 ఐపీఎల్ సీజన్ సజావుగా సాగిపోతోంది. ఉత్కంఠ భరిత మ్యాచ్‌లు, కళ్లు చెదిరే సిక్స్‌లతో ఆటగాళ్లు ప్రేక్షకులకు మజానిస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే 56 మ్యాచ్‌లు ముగిశాయి. మరో 18 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ మే 25 దాకా జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ తాజాగా జరిపిన దాడి, ఐపీఎల్ షెడ్యూల్‌పై ప్రభావం చూపనుందని ప్రచారం సాగుతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం అర్ధరాత్రి ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో పాక్ ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడి చేసింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడితో విరుచుకుపడింది. దీంతో ప్రస్తుతం భారత్– పాకిస్థాన్ మధ్య టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ నిర్వహించడం కష్టమేనని, విదేశీ ప్లేయర్లను తమతమ క్రికెట్ బోర్డులు వెనక్కి రమ్మంటాయేమో అని అభిమానుల్లో సందేహాలు తలెత్తుతున్నాయి. దీనిపై బీసీసీఐ స్పందించింది. ఈ సందేహాలపై క్లారిటీ ఇచ్చింది.దేశంలోని ప్రస్తుత పరిస్థితులను బీసీసీఐ గమనిస్తుందని బోర్డు మెంబర్ చెప్పారు. ‘ఆపరేషన్ సిందూర్’ ఇంపాక్ట్ ఐపీఎల్‌పై ఉండదని స్పష్టం చేశారు. టోర్నీ యథావిధిగా సాగుతుందని బుధవారం ఉదయం వెల్లడించారు. ‘ఐపీఎల్ షెడ్యూల్‌పై ‘ఆపరేషన్ సిందూర్’ ప్రభావం లేదు. భారత్‌లో ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీకి బ్రేక్ పడే ఛాన్స్ లేదు. పరిస్థితులు కఠినంగా మారితే అప్పుడు నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతానికైతే అంతా షెడ్యూల్ ప్రకారమే జరుగుతుంది’ అని బుధవారం బీసీసీఐ మెంబర్ ఒకరు మీడియాకు చెప్పారు. భారత్ కాకుండా వేరే దేశంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే, విదేశీ క్రికెట్ బోర్డులు వెంటనే తమ క్రికెటర్లను వెనక్కి పిలిపించుకునేవి. కానీ, భారత్‌లో భద్రతా పరంగా ఇబ్బంది ఉండదని ఆ బోర్డు పెద్దలకు కూడా తెలుసునని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ విషయంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించారు. ఇప్పటివరకు విదేశీ క్రికెటర్లు ఎవరూ తమ భద్రతపై ఆందోళన చెందలేదని పేర్కొన్నారు. కాగా, భారత ఆర్మీ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’పై యావత్ దేశమంతా భద్రతా దళాలపై ప్రశంసలు కురిపిస్తోంది. దీనిపై క్రికెటర్లు కూడా స్పందించారు.

# చెన్నైకి మూడో విజయం

## బ్రేవిస్ అదుర్స్ -కోల్‌కతా నాకౌట్ ఆశలు ఆవిరి?

కోల్‌కతా: డెవాల్డ్ బ్రేవిస్ (25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 52) మలుపుతిప్పే ఆటతో.. డిఫెండింగ్ చాంప్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ప్లేఆఫ్స్ అవకాశాలు దాదాపుగా ఆవిరయ్యాయి. బుధవారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 2 వికెట్లతో కోల్‌కతాపై గెలిచింది. తొలుత కోల్‌కతా 20 ఓవర్లలో 179/6 స్కోరు చేసింది. రహానె (48), రస్సెల్ (38), మనీష్ పాండే (36 నాటౌట్) ఫర్వాలేదనిపించారు. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ నూర్ 4 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో చెన్నై 19.4 ఓవర్లలో 183/8 స్కోరు చేసి గెలిచింది. శివమ్ దూబే (45), ఉర్విల్ పటేల్ (31) రాణించారు. వైభవ్ అరోరా 3 వికెట్లు తీశాడు.







ఆశలులేని స్థితి నుంచి..: పవర్‌ప్లేలో 62/5తో టాప్–5 వికెట్లు చేజార్చుకొన్న చెన్నై.. మ్యాచ్‌పై దాదాపుగా ఆశలు వదిలేసుకొంది. కానీ, దూబేతో కలసి బ్రేవిస్ ఆరో వికెట్‌కు 67 పరుగులు జోడించడంతో ఒక్కసారిగా మ్యాచ్‌లోకి వచ్చింది. 11వ ఓవర్‌లో అరోరా బౌలింగ్‌లో చెలరేగిన బ్రేవిస్ 3 సిక్స్‌లు, 3 ఫోర్లతో 30 పరుగులు రాబట్టడం హైలైట్. అయితే, ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న బ్రేవిసను వరుణ్ అవుట్ చేశాడు. విజయానికి చివరి 5 ఓవర్లలో 40 రన్స్ అవసరమవగా.. ధోనీ (17 నాటౌట్), దూబే ఏడో వికెట్‌కు 43 రన్స్ భాగస్వామ్యంతో గెలుపుముంగిట నిలిపారు. దూబేను కూడా అరోరా అవుట్ చేసినా.. అన్షుల్ (4 నాటౌట్) ఫోర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. ఓపెనర్లు మాత్రే(0), కాన్వే (0) డకౌటవగా, ఉర్విల్‌ను హర్షిత్ అవుట్ చేశాడు. అశ్విన్ (8), జడేజా (19) నిరాశపర్చారు.

%దెబ్బకొట్టిన నూర్: స్పిన్నర్ నూర్ దెబ్బకు కోల్‌కతా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. ఓపెనర్ గుర్బాజ్ (11) విఫలమైనా.. నరైన్ (26), రహానె రెండో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొన్నారు. దీంతో పవర్‌ప్లేను కోల్‌కతా 67/1తో ముగించింది. కానీ, 8వ ఓవర్‌లో నరైన్, రఘువంశీ (1)ని అవుట్ చేసిన నూర్ దెబ్బకొట్టాడు. రహానెను జడేజా బౌల్డ్ చేశాడు. ఈ దశలో రస్సెల్.. మనీషతో కలసి ధాటిగా ఆడుతూ స్కోరు వేగం పెంచాడు. అయితే, రస్సెల్, రింకూ సింగ్ (9)ను కూడా నూర్ అవుట్ చేశాడు.

# టెస్టు ఫార్మాట్‌కు రోహిత్ గుడ్‌బై

## హిట్‌మ్యాన్ అనూహ్య నిర్ణయం -వన్డేలలో కొనసాగుతానని ప్రకటన

**వరుస పరాభవాలా.. తన సారథ్యంపై విమర్శలా.. పేలవ ఫామా.. కారణం ఏదైనా హిట్‌మ్యాన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు.**
**ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా, అందరినీ ఆశ్చర్యపరుస్తూ సంప్రదాయ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.**
**భారత క్రికెట్‌లో ఆటగాడిగా, నాయకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న రోహిత్ శర్మ తన బాధ్యతలను ‘పరిమితం’ చేసుకుంటూ టెస్టులకు గుడ్‌బై పలికాడు.**
**గతేడాది ప్రపంచకప్ అనంతరం టీ20లకు దూరమైన రోహిత్.. ఇక వన్డేల్లో మాత్రం కొనసాగుతానని ప్రకటించాడు.**




హిట్‌మ్యాన్ టెస్టులకు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నట్టు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా రోహిత్ రిటైర్మెంట్‌పై తిరిగి వార్తలు షికారు చేస్తున్నాయి.

న్యూఢిల్లీ: సుదీర్ఘకాలంగా వస్తున్న ఊహాగానాలకు రోహిత్ శర్మ తెరదించాడు. టెస్టుల నుంచి రిటైరవుతున్నట్టు బుధవారం రాత్రి ప్రకటించాడు. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపాడు. దాంతో క్రికెట్‌లో రెండు ఫార్మాట్లకు హిట్‌మ్యాన్ వీడ్కోలు పలికినట్టయ్యింది. గత ఏడాది జూన్‌లో టీ20 వరల్డ్ కప్‌ను తన సారథ్యంలో అందించిన అనంతరం రోహిత్ పొట్టి ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇక సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకొంటున్న విషయాన్ని రోహిత్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. ‘అందరికీ హాయ్..టెస్టుల నుంచి నేను రిటైర్ అవుతున్న విషయాన్ని మీతో పంచుకుంటున్నా. సుదీర్ఘ ఫార్మాట్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. ఇన్ని సంవత్సరాలుగా నాకు మద్దతుగా నిలిచి, నాపై ప్రేమాభిమానాలు కురిపించిన అందరికీ కృతజ్ఞతలు. వన్డేలలో మాత్రం భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తా’ అని టెస్టుల్లో తాను ధరించే టోపీతో కలిపి 38 ఏళ్ల రోహిత్ తన ప్రకటనను ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు. కాగా, ఇటీవలే రోహిత్ కెప్టెన్సీలో ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీ టైటిల్‌ను టీమిండియా సొంతం చేసుకోవడం విశేషం.

**అందుకేనా నిర్ణయం?**
ఇంగ్లండ్‌తో టెస్టు సిరీసకు త్వరలోనే భారత జట్టును ఎంపిక చేయనున్నారు. మరోవైపు కొత్త సారథితోనే 2025–27 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప సైకిల్‌ను టీమిండియా ప్రారంభించాలని సెలెక్టర్లు నిర్ణయించినట్టు తెలిసింది. దాంతో కెప్టెన్‌గా రోహిత్‌ను తొలగించాలని సెలక్షన్ కమిటీ నిర్ణయించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే

**వారసుడు ఎవరు?**
రోహిత్ రిటైర్ కావడంతో టెస్టుల్లో భారత జట్టుకు కొత్త కెప్టెన్ రానున్నాడు. అయితే, రోహిత్ వారసుడు ఎవరనేది ఇప్పుడు ఆసక్తికరం. బుమ్రా, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ రేసులో ఉంటారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప కొత్త సైకిల్‌ను జూన్‌లో ఇంగ్లండ్‌తో ఆ దేశంలో జరిగే సిరీసతో భారత్ ప్రారంభించనుంది. త్వరలోనే జాతీయ సెలెక్షన్ కమిటీ ఈ సిరీసకు సారథితోపాటు జట్టును ఎంపిక చేయనుంది.

**ఒడిదుడుకులు..**
2023 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప ఫైనల్లో రోహిత్ సారథ్యంలోనే ఆస్ట్రేలియాతో భారత్ తలపడింది. ఆ సైకిల్ టెస్టు చాంపియన్‌షిపలో భారత్ ప్రశంసనీయంగానే రాణించింది. కానీ ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో, బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీసలో భారత జట్టు దారుణ వైఫల్యాలు చవిచూసింది. ఈ సిరీసలలో బ్యాటర్‌గా కూడా రోహిత్ పూర్తిగా నిరాశ పరిచాడు. పైగా..బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ సిరీస్ చివరి టెస్టు నుంచి రోహిత్ తనంతటతాను వైదొలిగాడు. దాంతో అప్పట్లోనే అతడు టెస్టుల నుంచి రిటైర్ అవుతాడనే ఊహాగానాలు వెల్లువెత్తాయి. వచ్చే నెలలో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ ప్రారంభం కానుండడంతో

**అరంగేట్రం ఘనంగా..**
ఓవరాల్‌గా కెరీర్‌లో 67 టెస్టులాడిన రోహిత్ 2021లో విరాట్ కోహ్లీ నుంచి సుదీర్ఘ ఫార్మాట్ పగ్గాలు స్వీకరించాడు. రోహిత్ సారథ్యంలో 24 టెస్టులు ఆడిన భారత్.. 12 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. తొమ్మిదింటిలో ఓడిపోయింది. మూడు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. పరిమిత ఓవర్ల ఆటలో తిరుగులేని మొనగాడుగా పేరుపొందిన రోహిత్ టెస్టుల్లో మాత్రం పెద్దగా రాణించలేకపోయాడు. సుదీర్ఘ ఫార్మాట్ అరంగేట్రం ఘనంగా చేసినా.. తర్వాత..తర్వాత..అదే స్థాయిలో సత్తా చాటలేకపోయాడు. ఒకే ఆర్డర్‌లోగాక ఓపెనర్‌గా, వివిధ స్థాయిల్లో బ్యాటింగ్ చేయడం టెస్టుల్లో రోహిత్ అంతగా ఆకట్టుకోలేకపోవడానికి కారణంగా చెబుతారు. 2013లో స్వదేశంలో వెస్టిండీసతో జరిగిన సిరీస్ దిగ్గజ బ్యాటర్ సచిన్‌కు వీడ్కోలు. ఆ సిరీసలో ఈడెన్‌గార్డెన్స్ మ్యాచ్‌లో రోహిత్ టెస్టుల్లో అడుగుపెట్టాడు. 177 పరుగులతో భళా అనిపించాడు. సొంత గ్రౌండ్ ముంబైలో జరిగిన రెండో టెస్టులో మరో శతకం (111 నాటౌట్)తో వహ్వా అనిపించాడు. తర్వాత నిలకడ లోపించడంతో టెస్ట్ జట్టులో సుస్థిర స్థానం సంపాదించలేకపోయాడు. 2019లో దక్షిణాఫ్రికాపై టెస్టులో డబుల్ సెంచరీ (212) చేయడం రోహిత్‌కు అత్యుత్తమ ప్రదర్శన.



# తుదిపోరుకు సురేఖ బృందం

షాంఘై: ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్–2 పోటీల్లో తెలుగమ్మాయిలు వెన్నం జ్యోతి సురేఖ, చికిత తానిపర్తి పతకం ఖాయం చేసుకున్నారు. ఈ టోర్నీలో భారత పురుషులు, మహిళల కాంపౌండ్ జట్లు ఫైనల్స్‌కు దూసుకెళ్లి కనీసం రెండు రజతాలు ఖరారు చేశారు. మహిళల టీమ్ ఈవెంట్‌లో సురేఖ, చికిత, మధురలతో కూడిన త్రయం సెమీస్‌లో బ్రిటన్‌ను.. అభిషేక్, ఓజాస్, రిషభ్‌లతో కూడిన పురుషుల బృందం డెన్మార్క్‌ను ఓడించింది.




# ఖేలో గేమ్స్‌లో తెలుగు అథ్లెట్ల జోరు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలుగు క్రీడాకారుల జోరు కొనసాగుతోంది. బుధవారం బిహార్‌లోని గయాలో జరిగిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంపత్, తీర్థ స్విమ్మింగ్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో రజతం, కాంస్యం నెగ్గారు. 4–100 మెడ్లే రిలేలో ఏపీ జట్టు కాంస్యం సాధించింది. ఆర్చరీ రికర్వ్ మిక్స్‌డ్ టీమ్‌లో ఏపీ జంట కోదండపాణి, వైష్ణవి కాంస్యం అందుకుంది. స్విమ్మింగ్ 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో తెలంగాణకు చెందిన సుహాస్ రజతం, 400 మీటర్ల మెడ్లేలో శ్రీనిత్య కాంస్యం, సైక్లింగ్‌లో తనీష్ కుమార్ కాంస్యం సాధించాడు.

# ఈడెన్ మ్యాచ్‌కు బాంబు బెదిరింపు

కోల్‌కతా: ‘ఆపరేషన్ సిందూర్’ నేపథ్యంలో..చెన్నై–కోల్‌కతా మ్యాచ్‌కు బాంబు బెదిరింపు రావడం కలకలం సృష్టించింది. బుధవారం మధ్యాహ్నం బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) అధికారిక ఈ–మెయిల్‌కు ఈ బెదిరింపు రావడంతో.. పోలీసులు మ్యాచ్‌కు వేదికైన ఈడెన్ గార్డెన్స్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# సాయిపల్లవి భారీ రెమ్యునరేషన్ పై బాలీవుడ్ లో తీవ్ర చర్చ

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న భారీ ప్రాజెక్టుల్లో 'రామాయణ' ఒకటి. ప్రముఖ దర్శకుడు నితేశ్ తివారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి నటిస్తున్నారు. అయితే, ఈ సినిమాకు సంబంధించి సాయి పల్లవి పారితోషికంపై ప్రస్తుతం ఓ ఆసక్తికరమైన వార్త బీ-టౌన్‌లో చక్కర్లు కొడుతూ, తీవ్ర చర్చకు దారితీసింది.

ఈ 'రామాయణ' కోసం సాయి పల్లవి ఏకంగా రూ. 13 కోట్ల పారితోషికం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే, భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక నాయిక ఇంత భారీ మొత్తంలో రెమ్యూనరేషన్ అందుకోవడం ఇదే ప్రథమం అవుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో రావణాసురుడి పాత్రలో శాండల్‌వుడ్ స్టార్ యష్ కనిపించనుండగా, సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా వంటి వారు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారని సమాచారం. సీత పాత్రకు దక్షిణాది నటి సాయి పల్లవిని ఎంపిక చేయడంపై కొందరు బాలీవుడ్ నటీమణులు అసంతృప్తి వ్యక్తం చేశారని, "బాలీవుడ్‌లో నటీమణులే కరవయ్యారా? పొరుగు రాష్ట్ర నటిని ఎందుకు తీసుకోవాలి?" అని మండిపడ్డారని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి.ఈ భారీ పారితోషికం వార్త బయటకు రావడంతో, సాయి పల్లవిపై నెట్టింట కొందరు ప్రతికూలంగా స్పందిస్తున్నారు. ముఖ్యంగా బాలీవుడ్ పరిశ్రమకు చెందిన కొందరు, "సాయి పల్లవికి అంత మొత్తం ఇవ్వాల్సిన అవసరం ఉందా? ఆమెకు అంత సీన్ ఉందా?" అంటూ ఘాటుగా విమర్శిస్తున్నట్లు సమాచారం. ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందుకోవడానికి ఆమె అర్హురాలేనా అనే కోణంలో చర్చలు జరుగుతున్నాయి.అయితే, సాయి పల్లవి నిజంగానే రూ.13 కోట్లు డిమాండ్ చేశారా? లేదా ఇవి కేవలం వదంతులేనా? అనే విషయంపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.



## బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌తో అల్లు అర్జున్

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.

## తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ



లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.




## ఆయన ఒప్పుకున్నాక మరింత నమ్మా!

కెరీర్ స్టార్టింగ్ నుంచి విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేసి వాటితో ఆడియన్స్ ను అలరిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ శ్రీవిష్ణు. ఈ టాలెంటెడ్ నటుడు నటించిన తాజా సినిమా సింగిల్. ఆల్రెడీ ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్, ట్రైలర్ ప్రామిసింగ్ గా ఉండటంతో సింగిల్ పై మంచి అంచనాలేర్పడ్డాయి.సింగిల్ సినిమా మే 9న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా శ్రీవిష్ణు మీడియాతో మాట్లాడి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించాడు. డైరెక్టర్ కార్తీక్ రాజు చెప్పిన కథ తనకు బాగా నచ్చిందని, అందుకే వెంటనే ఈ సినిమాను ఓకే చేశానని శ్రీవిష్ణు చెప్పాడు. వెన్నెల కిషోర్ కూడా ఈ సినిమాలో నటించడానికి ఒప్పుకున్న తర్వాతే ఈ సినిమా 100% సక్సెస్ అవుతుందని భావించినట్టు కూడా శ్రీవిష్ణు తెలిపాడు.సినిమాలో తనకు వెన్నెల కిషోర్ కు మధ్య వచ్చే సీన్స్ ఎంతో సరదాగా ఉంటాయని చెప్పిన శ్రీవిష్ణు ఈ సినిమాలోని లవ్ స్టోరీ చాలా కొత్తగా ఉంటుందని, గత సినిమాల కంటే ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా విభిన్నంగా ఉంటుందని చెప్పాడు. సింగిల్ సినిమా చాలా క్లియర్ గా, కుటుంబ సమేతంగా చూసి ఆనందించేలా ఉంటుంది శ్రీవిష్ణు వెల్లడించాడు.సినిమాలో ఒక్క డల్ మూమెంట్ కూడా ఉండదని, సినిమా చూసినంతసేపూ నవ్వుతూనే ఉంటారని చెప్పిన శ్రీవిష్ణు ఈ సినిమాకు విశాల్ చంద్రశేఖర్ అందించిన మ్యూజిక్, బీజీఎం సినిమా స్థాయిని మరింత పెంచిందని చెప్పుకొచ్చాడు. విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా విజయంపై శ్రీవిష్ణు చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు.

## జెట్ స్పీడ్ లోనే రవితేజ న్యూ కాంబో!



మాస్ మహారాజ్ రవితేజ ఎప్పుడూ కూడా వైవిధ్యమైన కథలతో అభిమానులను అలరించేందుకు ప్రయత్నిస్తాడు. 'క్రాక్', 'ధమాకా' సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్న రవితేజ, తన స్టైల్‌లో మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో బాక్సాఫీస్ షేక్ చేశాడు. కానీ, ఈ మధ్య కొన్ని సినిమాలు అతని ఇమేజ్‌కు తగ్గట్టుగా లేకపోవడంతో డిజాస్టర్స్‌గా మిగిలాయి.'రావనసుర', 'టైగర్ నాగేశ్వరరావు', 'ఈగల్', 'మిస్టర్ బచ్చన్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో రవితేజ తన కొత్త సినిమాలతో మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు. ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా రవితేజ ఇమేజ్‌కు తగ్గట్టుగా మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో రిలీజ్ కానుంది. ఈ సినిమాతో రవితేజ మళ్లీ బాక్సాఫీస్ వద్ద సందడి చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. మాస్ జాతర సినిమా తర్వాత రవితేజ కొత్త ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, రవితేజ కిషోర్ తిరుమలతో ఓ కొత్త సినిమా స్టార్ట్ చేయబోతున్నాడు.ఈ సినిమా షూటింగ్ జూన్ 3, 2025 నుంచి మొదలవుతుందని టాక్. ఈ ప్రాజెక్టుని కూడా మాస్ రాజా జెట్ స్పెస్ లోనే ఫినిష్ చేసి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలని చూస్తున్నారట. ఇక 'చిత్రలహరి', 'రెడ్' సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిషోర్ తిరుమల, ఈ సినిమాలో రవితేజతో ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీసుకొస్తున్నాడు. ఈ సినిమాకు కూడా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. మంచి ట్రీట్ ఇవ్వనుందని అంటున్నారు.సినిమా కథ వివరాలు ఇంకా బయటకు రాలేదు,

## ప్రశాంత్ వర్మ యూనివర్స్ లోకి మెగా హీరో!





మెగా వారసుడు వరుణ్ తేజ్ ప్రయోగాలు చేయడంలో ఏమాత్రం వెనుకడుగు వేయని హీరో. మెగా హీరోల్లో అతడు అందుకే స్పెషల్ అయ్యాడు. ఎంతో మంది హీరోలున్నా? ఎవరు చేయని ప్రయోగాలు చేసి తనకం టూ ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు. ప్రయోగాలన్నీ సక్సెస్ కానప్పటికీ వరుణ్ ఇమేజ్ మాత్రం ఎక్కడా చెక్కు చెదరలేదు. ఇది అతడి ప్రతిభకు తార్కాణం. డిఫరెంట్ జానర్ చిత్రాలు ఫెయిల య్యాయని వరుణ్ వెనక్కి తగ్గడం లేదు.డిఫరెంట్ కాన్సెప్ట్ లు ఏవీ తన దగ్గరకు వచ్చినా? బాగుంది అంటే నో చెప్పకుండా లాక్ చేస్తున్నాడు. తాజాగా వరుణ్ తేజ్ , ప్రశాంత్ వర్మ యూనివర్స్ లోకి అడుగు పెడు తున్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ వర్మ తనకంటూ ఓ యూనివర్స్ ని క్రియేట్ చేసుకుని సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. వేరు వేరు కథలతో సినిమాలు చేస్తూనే మరోవైపు తన యూనివర్స్ ని కూడా కంటున్యూ చేసేలా ప్రణాళిక సిద్ధం చేసి పెట్టుకున్నాడు.ప్రస్తుతం %-%కాంతార%-% ఫేం రిషబ్ శెట్టితో %-%జై హనుమాన్%-% చిత్రం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇది %-%హనుమాన్%-% కి కంటున్యూ గా వస్తున్న చిత్రం. దీన్ని యూనివర్స్ లో కి తీసుకొచ్చి రకరకాల చిత్రాలు చేయడానికి సంకల్పించాడు. ఇదే యూనివర్స్ లో భాగమవ్వాలని మెగాస్టార్ చిరంజీవి సైతం ఆశాభావం వ్యక్తం చేసారు. కానీ ప్రశాంత్ వర్మ ఆలోచనల్లో చిరంజీవి కనిపించలేదు. ఆయన లేకపోయినా వాళ్ల బ్బాయి వరుణ్ తేజ్ ఇప్పుడు ఇదే యూనివర్స్ లోకి ఎంటర్ అవ్వడం ఇంట్రెస్టింగ్.పీసీయూ నుంచి చాలా సినిమాలు చేసే అవకాశం ఉంది. అందులో ఓ చిత్రంలో వరుణ్ తేజ్ నటించే అవకాశాలున్నాయి. కానీ అదెప్పుడు జరుగుతుంది? అన్నది మాత్రం క్లారిటీ లేదు. ప్రస్తుతం వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. ఇది పూర్తయిన తర్వాత పీసీయూ పై మరికొంత క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.